ప్రజాశక్తి
ఆదివారం 6 ఏప్రిల్ 2025
అనంతపురం

టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

ప్రయివేటు షురూ..!

ప్రయివేటు విద్యా సంస్థల వేట మొదలైంది. ఈ ఏడాది ఇంకా విద్యా సంవత్సరం ముగియకనే కొత్త విద్యార్థుల కోసం అన్వేషణ మొదలు పెట్టారు. ఆయా ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు యాజమాన్యం లక్ష్యాలను నిర్దేశించింది. తప్పనిసరిగా ఇంత మంది విద్యార్థులను చేర్పించాలనే లక్ష్యం వారి ముందుంచింది. దీంతో కొత్తగా పాఠశాలల్లో చేరే పిల్లల్ని కనుగొనే పనిలో ఉపాధ్యాయులు, సిబ్బంది నిమగ్నం అయ్యారు.

- ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల అడ్మిషన్ల ఒత్తిడి
- ఉపాధ్యాయులు, సిబ్బందికి టార్గెట్
- అడ్మిషన్లను పెంచుకోవడమే లక్ష్యం
- ఇప్పుడు వేడుకోలు.. తర్వాత ఫీజు ఒత్తిళ్లు..



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం అయిన తర్వాత అడ్మిషన్లను చేసుకోవడం పరిపాటి. ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు రావడంతో ముందస్తు అడ్మిషన్లు తెరపైకి వచ్చాయి. ఇవి ఎంతలా అంటే ఇంట్లో పాఠశాలలో చేర్పించే చిన్నారి ఉంటే బస్సులో సీటు కోసం కర్చీఫ్ వేసేలా ఆ పిల్లాడిపై కర్చీఫ్ వేస్తున్నారు. ప్రయివేటు యాజమాన్యల ఒత్తిడితో అందులో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది కొత్త అడ్మిషన్ల కోసం ఎవరి పిల్లలున్నారన్న దానిపై ఆరాలు తీయడం మొదలు పెట్టారు. మరికొంత మంది మొబైల్‌ఫోన్ నంబర్లు తీసుకని తమ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు ఆరంభమయ్యాయని, తక్షణం రిజర్వు చేసుకోవాలని ప్రాధేయపడుతున్నారు. ఒకసారి తమ విద్యా సంస్థను చూడాలంటూ తల్లిదండ్రులను కోరుతున్నారు. పదవ తరగతి పూర్తయిన వారికి ఇంటర్మీడియట్‌లో తమ కళాశాల చేర్చాలని తల్లిదండ్రులకు ఎడతెరిపి లేకుండా ఫోన్లు వస్తుండటం గమనార్హం. ఇంకా పరీక్షల ఫలితాలే రాలేదు.. అప్పుడే అడ్మిషన్లు ఏమిటంటూ తల్లిదండ్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పుడు చేర్చాలని ఒత్తిడి.. తరువాత ఫీజుల ఒత్తిడి

విద్యా సంవత్సరం ప్రారంభంలో తమ విద్యా సంస్థల్లో చేర్చాలని బతిమాలి చేర్చుకోవడం జరుగుతుంది. ఇక తల్లిదండ్రులు ఈ విజ్ఞప్తులకు తలొగ్గి ప్రయివేటు విద్యా సంస్థల్లో చేరుస్తున్నారు. విద్యార్థిని పాఠశాలల్లో చేర్చేంత వరకు బాగానే ఉన్నా ఆతర్వాతనే అసలు కథ మొదలవుతుంది. ప్రయివేటు పాఠశాలల్లో పిల్లల్ని చేర్చిన తర్వాత తల్లిదండ్రులకు ఫీజుల మోత మొదలవుతుంది. ఈ ఫీజులు ఒత్తిడి ఎలా ఉంటుందంటే వీటిని తట్టుకోలేక విద్యార్థులు చనిపోయే పరిస్థితి కూడా ఉంటుంది. ఈ విద్యా సంవత్సరంలోనే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇద్దరు విద్యార్థులు ఫీజు ఒత్తిళ్లు తాళలేక మృతి చెందిన ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఫీజుల ఒత్తిడిలో నారాయణ విద్యా సంస్థలో ఒక విద్యార్థి తరగతి గది నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మరో కళాశాలలో బయటకెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంత జరుగుతున్నా విద్యా సంస్థల ధన దాహానికి కళ్లెం వేసే చర్యలను అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలుండటం లేదన్న విమర్శలున్నాయి. ఈ విద్యా సంవత్సరంలోనైనా ఇటువంటి ఫీజు ఒత్తిళ్లు లేకుండా తగిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది చూడాల్సి ఉంది.

అధికారులు చర్యలు తీసుకోవాలి

నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న ప్రయివేటు విద్యా సంస్థలపై అధికారులు దృష్టి సారించాలి. ముందస్తు అడ్మిషన్లు తీసుకునే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి. అటువంటి కళాశాలలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి. అలా తీసుకోకపోవడంతోనే గతేడాది ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు జిల్లాలో చూశాం. ఈసారైనా అధికార యంత్రాంగం అటువంటి ఘటనల నివారణకు చర్యలు తీసుకోవాలి.

పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

టిడ్కో ఇళ్లను ఇవ్వండి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-గుత్తి

టిడ్కో గృహాలకు సంబంధించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల ఆధ్వర్యంలో గుత్తి మున్సిపాలిటీలో టిడ్కో గహాలను సిపిఎం బృందం శనివారం పరిశీలించింది. ఈ సందర్భంగా నల్లప్ప మాట్లాడుతూ గుత్తి మున్సిపాల్టీకి సంబంధించి 300 మంది లబ్ధిదారులను గుర్తించి టిడ్కో ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. వీటిలో 90 ఇళ్లకు సంబంధించి నిర్మాణాలు చిన్న చిన్న పనులు చేస్తే లబ్ధిదారులకు స్వాధీనం చేసే అవకాశం ఉందన్నారు. మిగిలిన 210 ఇళ్లకు సంబంధించిన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులకు ఇచ్చేందుకు చేపట్టిందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇదే హామీని కూటమి ప్రభుత్వం ఇచ్చిందని, ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి టిడ్కో గృహాలను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎన్.రేణుక, యు.మల్లికార్జున, ఎం.మల్లేష్, సి.రమేష్ పాల్గొన్నారు.

'మన డివిజన్-మన బాధ్యత'

టిడిపి ఆటో ప్రచారం

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు 42వ డివిజన్ మైనార్టీ నాయకుడు దాదు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డివిజన్‌లో చెత్త, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు 'మన డివిజన్-మన బాధ్యత్' అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ప్రజలకు చెత్తా చెదారం, డ్రెయినేజీల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఆటో ద్వారా ప్రచారం చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన ఆటోను ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారామ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగారామ్‌తోపాటు దాదు మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటేనే ఎక్కడైనా పరిశుభ్రత సాధ్యమన్నారు. అందుకే అవగాహన కల్పించేందుకు ఆటోల ద్వారా ప్రచారం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార ఆటోను ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి : మంత్రి కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

డా॥బాబు జగ్జీవన్ రామ్ సేవలు, పరిపాలనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు డా॥బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం నాడు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతపురం నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో మంత్రితో పాటు జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయగిరిజమ్మ, కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

అనంతపురం సప్తగిరి సర్కిల్ చర్చి ఎదురుగా ఉన్న డా॥బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని గుర్తు చేసుకోవడానికి, భావితరాలకి వారి ఆలోచనలను పంచడానికి అందరూ కషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువకునిగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. ఆ తర్వాత కేంద్ర మంత్రిగా పరిపాలనలో భాగస్వామ్యం అయ్యి అనేక ప్రజాపయోగ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రాజకీయాల్లోకి రాకముందే అస్పృశ్యతను నివారించడానికి ఒక ఫోరంను ఏర్పాటు చేసి సమానత్వం కోసం పోరాటం చేశారన్నారు. కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తి, ఆదర్శంతో వివిధ ప్రభుత్వ పథకాల అమలులో అనంతపురం జిల్లా ముందంజలో ఉందని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ నుంచి అన్ని పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, డిఆర్ఒ ఎ.మాలోల, ఆర్డీవో కేశవనాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి రాధికతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్‌కుమార్

శుద్ధ గనిలో పేలిన డిటోనేటర్లు

- నలుగురికి తీవ్రగాయాలు
- ఆసుపత్రికి తరలింపు
- తరచూ పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

యాజమాన్యం నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వంతో గనుల్లో పని చేసే కార్మికులకు ఎదోఒకరోజు ప్రమాదం వాటిల్లుతుందని అందరూ భయపడినట్లుగానే జరిగింది. భూగర్భ గనిలో పనులు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు డిటోనేటర్లు పేలి నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం ఉదయం అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం కిష్టపాడు గ్రామం వద్ద ఉన్న విజయనాగ మైనింగ్ పరిశ్రమలో ఈ ఘటన చోటు చేసుకుంది. కార్మికులు పని చేస్తున్న సమయంలో గనిలో ముందస్తుగా అమర్చిన డిటోనేటర్లు పేలి నిప్పుకనికలు ఎగిరిపడ్డాయి. భయంకర ధ్వని కార్మికులు పరిసర ప్రాంత ప్రజలను వణికించింది. ఈ ఘటనలో నలుగురు కార్మికులు తీవ్రగాయాల పాలయ్యారు. ఈ ఘటనతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది.

ప్రమాదం జరిగిన గని ప్రాంతం

పెద్దవడుగూరు మండలం కొండుపల్లి సమీపంలో విజయనాగ మైనింగ్ పరిశ్రమ ఉంది. ఇందులో కొండపల్లి గ్రామానికి చెందిన తిరుపాలు, యాడికి మండలం తూట్రాలపల్లికి చెందిన హరికష్ణ, నాగయ్య, రామరాజుపల్లికి చెందిన మంగల కొండన్నలు కార్మికులుగా పని చేస్తున్నారు. రోజు మాదిరే శనివారం ఉదయం నలుగురు కార్మికులు భూగర్భగనుల్లో శుద్ధబలపం రాయిని తవ్వడానికి వెళ్లారు. పని ప్రదేశంలో గతంలో గనిలో అమర్చిన పేలుడు పదార్థం పేలకపోవడంతో వాటిని వదిలేశారు. శనివారం నాడు ఆ ప్రాంతంలో కొత్తగా డిటోనేటర్లు పెట్టేందుకు రంధ్రాలు ఏర్పాటు చేస్తున్న సమయంలో గతంలో అమర్చిన డిటోనేటర్లు ఆకస్మాత్తుగా పేలాయి. దీంతో అక్కడున్న నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. రక్తగాయాలతో నలుగురూ అక్కడికక్కడే కుప్పకూలారు. పేలుడు సంభవించిన విషయాన్ని బయటి వ్యక్తులు గుర్తించి వెంటనే గని యజమానులకు సమాచారం అందించారు. స్థానికుల సహాయంతో గనిలోకి వెళ్లి గాయపడిన వారిని రోప్‌వే ద్వారా బయటకు తీసుకొచ్చారు. ప్రాథమిక చికిత్స నిమిత్తం యాడికిలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. గనిలో ప్రమాదం విషయం తెలుసుకున్న సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ప్రమాదాలు జరుగుతున్నా.. అధికారుల స్పందన కరువు..

పెద్దవడుగూరు, సమీప ప్రాంతాల్లో ఉన్న గనుల్లో వరుసగా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా సంబంధిత కార్మిక శాఖ, ఇతర అధికారులు స్పందించడం లేదని కార్మికులు విమర్శిస్తున్నారు. యాజమాన్యాలు మొక్కుబడిగానే కార్మిక చట్టాలను అమలు చేస్తున్నారు. ఇవన్నీ అధికారులకు తెలిసినా యాజమాన్యం వారికి వత్తాసు పలుకుతూ గనులను కనీసం పరిశీలన కూడా చేయనట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల సంక్షేమం, పనులు చేస్తున్న చోట భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

ప్రమాదంలో గాయపడిన కార్మికులు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-ఉరవకొండ

వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామానికి చెందిన నక్కుల కొమ్మే కేశన్నకు మంజూరైన రూ.75,440.00 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రభుత్వం కష్టాల్లో ఉన్న వారికి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మెరుగైన చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందించి ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు సి.ఎర్రిస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు జె.లింగమూర్తి, ఎన్.మహేష్, కె.వన్నర్జన, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ చెక్కు అందజేస్తున్న ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

మంత్రి పయ్యావులకు సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు మన్నిల రామాంజినేయులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను శనివారం అనంతపురంలోని నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుకల పల్లి గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 248/1సి1, 248/1సి2లో దాదాపు 9.47 ఎకరాల ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు కబ్జా చేశారని తెలిపారు. ఈ భూమిని దశాబ్ధాలుగా గ్రామంలోని పేదలు వారి అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నారన్నారు. అయితే ఇటీవల కొందరు రాజకీయ నాయకులు, రియల్టర్లు అధికారులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా, తప్పుడు పత్రాలతో మోసపూరితంగా సంబంధిత ప్రాంతాల్లో కాకుండా వేరే నియోజకవర్గాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి పత్రాలను, ఇతర వివరాలను సైతం సాక్ష్యాధారాలతో అధికారులకు సమర్పించామని తెలిపారు.

ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయని, ఇంత విలువైన ప్రభుత్వ ఆస్తులను ముదిగుబ్బ మండలానికి చెందిన మండల పరిషత్ అధ్యక్షుడు గోడ్డుమ్మరి ఆదినారాయణ యాదవ్, అతని బినామీలు శంకరరెడ్డి ఇతరులు అసైన్డ్ భూములను అక్రమంగా తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకుని కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేశారని ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. సిపిఎం పిర్యాదు మేరకు వీరిపై ఇప్పటికే జిల్లా రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం మంత్రికి తెలిపారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి భూమిని స్వాధీనం చేసుకుని గ్రామ ప్రజల అవసరాలకు వినియోగించాలన్నారు. భూములపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలన్నారు. ఈ భూకబ్జాల వెనుక ఉన్న గతంలో సహకరించిన అధికారులపై ప్రభుత్వం విచారణ చేపట్టాలన్నారు. భూకబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇందుకు మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు.



మంత్రి కేశవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఎమ్మెల్యేను కలిసిన రాప్తాడు మార్కెట్ యార్డు ఛైర్మన్

రాప్తాడు : రాప్తాడు మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా ఎంపికైన కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన బి.సుధాకర్‌చౌదరి శనివారం అనంతపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. అంతకుముందు రామగిరి మండలం వెంకటాపురంలో ఉన్న పరిటాల రవి ఘాట్‌కు వెళ్లి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా సుధాకర్‌చౌదరి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాప్తాడు మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా నియమించిన సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. రాప్తాడు మార్కెట్ యార్డు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

సుధాకర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సునీత

రాతిదూలం లాగుడు పోటీలు

ప్రజాశక్తి-గుత్తి

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మండలంలోని శ్రీపురం గ్రామంలో సర్పంచి ఉండ్రా రామలింగయ్య ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలను టిడిపి గుత్తి, పామిడి మండలాల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పోటాపోటీగా రాతి దూలం లాగుడు పోటీలు జరిగాయి. టిడిపి మండల నాయకులు, శ్రీపురం గ్రామ నాయకులు ఆర్థిక సహాయంతో పోటీల విజేతలకు బహుమతులు ఏర్పాటు చేశారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామానికి చెందిన మస్తాన్‌యాదవ్ వృషభాలు మొదటి బహుమతి రూ.30వేలు, బొమ్మనహల్ మండలం గోవిందవాడకు చెందిన గురుస్వామి వృషభాలు రెండో బహుమతి రూ.20వేలు, బొమ్మనహాల్ మండలం లింగాదల్‌కు చెందిన ఎర్రిస్వామి వృషభాలు మూడవ బహుమతి రూ.15 వేలు, కడప జిల్లా వేముల మండలం తెర్నపాడు కు చెందిన భువనేశ్వర్ కుమార్ వృషభాలు నాల్గవ బహుమతి రూ.10వేలు, గుత్తి మండలం శ్రీపురం గ్రామానికి చెందిన మోహన్‌బాబు వృషభాలు ఐదవ బహుమతి రూ.5వేలు దక్కించుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ ఎంకె. చౌదరి,నాయకులు చికెన్ శీనా, బి.రమేష్,న్యాయవాది సోము,ప్రసాద్,రమణ, డేగ మద్దిలేటి,కోనా లక్ష్మణరావు,చంద్ర, లోకేష్, నామాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న గుమ్మనూరు జయరామ్

జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

జయంతి కార్యక్రమాల్లో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

అమూల్య రత్నం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని జెఎన్‌టియు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు పిలుపునిచ్చారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని జెఎన్‌టియులోని అబ్దుల్ కలాం పరిపాలన భవనంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ స్వాతంత్య్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, గొప్ప ప్రజానాయకుడిగా దేశానికి ఎన్నో సేవలు చేశాడన్నారు. అంతేగాకుండా అత్యంత చిన్న వయస్సులో మొదటి కేబినేట్‌లో మంత్రి పదవి సాధించిన ఏకైక వ్యక్తి అని గుర్తు చేశారు. జగ్జీవన్‌రామ్ కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా అంకిత భావంతో పని చేశారన్నారు. అలాంటి ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి వీసీ ఎన్.దేవన్న, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, డైరెక్టర్లు పిఆర్ భానుమూర్తి, సత్యనారాయణ, బి.ఈశ్వర్‌రెడ్డి, పద్మ సువర్ణ, సురేష్‌బాబు, ఒటిపిఆర్‌ఐ డైరెక్టర్ జివి సుబ్బారెడ్డి, నాగప్రసాద్ నాయుడు, వైశాలి ఘోర్పడే, సుజాత, కిరణ్మయి, విబి చిత్ర, శోభాబిందు, ఎం.అంకారావు, జె.శ్రీనివాసులు, శంకర్, శేఖర్‌రాజు, ఒటిపిఆర్‌ఐ ప్రిన్సిపాల్ గోపీనాథ్, వీసీ పిఎలు నూర్ మహమ్మద్, శ్రీనివాసులు, రిజిస్ట్రార్ పిఎ అబ్బాస్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం సంగమేష్ సర్కిల్‌లోని జెవివి జిల్లా కార్యాలయంలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు జెవివి రాష్ట్ర నాయకులు సాకే భాస్కర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి, లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు డాక్టర్ పి.ప్రసూన, మహమ్మద్ జిలాని, రామిరెడ్డి, తిరుపాలు, ప్రసాద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు నగరంలోని టిడిపి కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కోనంకి గంగారామ్, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, కార్పొరేటర్ బాలాంజనేయులు, పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, కూచి హరి, సాకే లక్ష్మీ నరసింహ, సుధాకర్‌యాదవ్, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగులు, సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

సిఐటియు, మున్సిపల్ ఉద్యోగులు కార్మికులు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో కెఎస్‌ఆర్ బాలికల పాఠశాల వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఏటీపీ రూరల్ అధ్యక్షుడు జీవరత్నం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం.నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, నగర అధ్యక్ష కార్యదర్శులు బండారి ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, మహిళా కన్వీనర్ మంత్రి వరలక్ష్మి, ప్రజానాట్యమండలి పుల్లన్న, నాగేంద్ర, కమిటీ సభ్యులు, పెన్నా, నల్లప్ప, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం రూరల్ : ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రధాన సమావేశ మందిరంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జెడ్పీ సిఇఒ రామచంద్రారెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న జెవివి నాయకులు

నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, శాసన మండలి సభ్యులు మంగమ్మ, మేయర్ వసీ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం సిటీ : మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షులు కెప్టెన్ దూదేకుల షేకన్న ఆధ్వర్యంలో శనివారం నగరంలోని హెచ్ఎల్‌సి కాలనీలో ఉన్న కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు ట్రెజరర్ తిమ్మారెడ్డి, మాస్టర్ వారెంట్ ఆఫీసర్ బషీర్‌అహ్మద్, రంగారెడ్డి, ఆర్ఎస్ నాగరాజు, బి.రవికుమార్, మహబూబ్ పీరా, బాలస్వామి, ఖాజా మొయినుద్దీన్, ఎంవి సుబ్బరాజు, సార్జెంట్ సంజీవ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : కుల వివక్షపై పోరాటం చేసిన బాబూ జగ్జీవన్‌రామ్ దళిత బాంధవుడని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు కొనియాడారు. శనివారం స్థానిక ఆర్అండ్‌బి వసతి గృహం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్, కార్యదర్శివర్గ సభ్యులు సాకే నాగరాజు, సురేంద్రబాబు, బి.రంగమ్మ, పట్టణ కమిటీ నాయకులు బి.జ్యోతి, రాము నాయక్, షాషావలి, ఐద్వా నాయకులు షకీరా, సరస్వతి, ప్రజాసంఘాల నాయకులు ఎస్‌కెఎం బాషా, వీరన్న, డేనియల్, జాషువ, రామాంజి, చిన్న వీరన్న, మస్తాన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని దండోరా కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రంగాపురం పుల్లప్పమాదిగ, మీనుగ రామాంజనేయులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు సీనియర్ నాయకులు నడిమిదొడ్డి నారాయణ, తుంపెర కుళ్లాయప్ప, రామకృష్ణ, రాజకుళ్లాయప్ప, నల్లప్ప, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని కృష్ణస్వామి ఆలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు నాయకులు ఆదినారాయణ, సిపిఐ నాయకులు చింతా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : మండల కేంద్రం సమీపంలోని ఎన్‌హెచ్ 44 వై జంక్షన్ దగ్గర ఉన్న జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎంసి సుంకన్న, ఎదురూరు మల్లికార్జున, బిజెపి మండలాధ్యక్షుడు అంజినాయక్, కుమార్, మేజర్ లక్ష్మీనారాయణ, టిడిపి మైనార్టీ నాయకుడు బాబా ఫక్రుద్దీన్, భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సాకే ఓబులేసు,కొండాపురం రంగనాయకులు, పూలకుంట రాము, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, కొండాపురం రవి, వీఆర్వోలు భాగ్యలక్ష్మి, పరంజ్యోతి, గజరాంపల్లి ప్రసాద్, రామకృష్ణ, శంకర్, ముత్యాలు, జర్నలిస్టు వాల్మీకి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో నివాళులర్పిస్తున్న విసి హెచ్.సుదర్శనరావు, సిబ్బంది

రాయదుర్గం : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మ శాలి డైరెక్టర్ పొరాళు పురుషోత్తం, ఎం.ఆనంద్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్, చిన్నికృష్ణ, సీన, రవి, సిద్ధప్ప, తిప్పేస్వామి, ఆంజనేయులు, రామాంజనేయులు, మల్లేష్, నాగరాజునాయక్, వెంకటేష్, రమేష్, కిట్టు కృష్ణ, తెలుగు యువత ప్రవీణ్, శ్రీనివాసులు, లోకేష్, సిద్ధు, సంతోష్ పాల్గొన్నారు.

అలాగే వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప, వైసిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైసిపి రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి శివ, నాయకులు శ్రీనివాసులు, శారద, గోవిందరాజులు, బషీర్, నిజాముద్దీన్, నజీర్, అరవింద్, గోవింద పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు పట్టణంలోని ప్రజావేదికలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివన్న, కొల్లాపురప్ప, అబ్దుల్ రహిమాన్, గౌని శ్రీనివాసులురెడ్డి, డీకే రామాంజినేయులు, కోనంకి రాజశేఖర్, షామీర్, కుబేర్ యాదవ్, కొల్లాపూరి, మల్లిపల్లి నారాయణ, కునే సాయినాథ్, ఇటుకల రామాంజినేయులు, సునీల్, లాయర్ ఆంజనేయులు, గోవిందప్ప, పెద్దన్న, శ్రీనివాసులు, హనుమంతరాయుడు, నాగరాజు, ప్రసాద్, తిమ్మరాజు, మారెన్న, రమేష్, శ్రీనివాసులు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

అలాగే వైసిపి ఆధ్వర్యంలో పట్టణంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బోయ తిప్పేస్వామి, తలారి రాజకుమార్, నారాయణపురం వెంకటేష్, కౌన్సిలర్లు పరమేషప్ప, లక్ష్మన్న, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అఫ్జల్, గొల్ల సూరి, బట్వాన్ పల్లి ఆంజనేయులు, షెక్షావలి, బిక్కి హరి, ఇటుకుల నాగరాజ్, రామాంజియాదవ్, హరి, టపాల్ బాబా, గుబనపల్లి నాగరాజ్, దొడగట్ట మురళి, పాతలింగ, మల్లాపురం మల్లీ, హబీబ్, టపాల్ జాకీర్, బోరంపల్లి రామిరెడ్డి, దొరకట్ట సూరి, ఆనంద్, పెయింటర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఎంహెచ్ఒ డాక్టర్ నారాయణస్వామి, కార్యాలయం పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు, పిఎంఒ నాగన్న, సత్యనారాయణ హెచ్ఇఒ శ్రీనివాసులు, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : మండల వ్యాప్తంగా శనివారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సిఎస్‌డిటి కె.సూర్యనారాయణ, పెన్షనర్ల సంఘం తాలూకా ఉపాధ్యక్షురాలు స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు, ఎంఆర్‌పిఎస్ ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్ ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, నాయకులు ఎన్.ఈరన్న, పాల్గొన్నారు.

ఉరవకొండ : బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలు కొనసాగిద్దామని నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ జాయింట్ కమిటీ కన్వీనర్ మధుబాబు పిలుపునిచ్చారు. శనివారం ఎస్సీ, ఎస్టీ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జెఎసి సభ్యులు సాకే భాస్కర్, మీనుగ భాస్కర్, మీనుగ గోపాల్, సాకే రమేష్, సోమశేఖర్, గుడిసి రాజేష్, పురుషోత్తం, రాజశేఖర్ యల్లప్ప పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

జెడ్పీ హాలులో నివాళులర్పిస్తున్న ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, సిబ్బంది


గుంతకల్లులో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఘనంగా 'నారాయణ'లో గ్రాడ్యుయేషన్ డే

అనంతపురం : కళ్యాణదుర్గం రోడ్డు బ్రాంచు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసే ప్రయత్నంలో భాగంగానే గ్రాడ్యుయేషన్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులతోపాటు సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీలిమ రాధానాయుడు, డీన్ గౌసియా, వైస్ ప్రిన్సిపాల్ పవిత్ర వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సంధ్యామూర్తి శిష్యులకు 'స్వర్ణ కలశాలు'

అవార్డులతో సంధ్యామూర్తి శిష్యులు

అనంతపురం : నాట్యమయూని సంధ్యామూర్తికి చెందిన శ్రీనృత్య కళానిలయం విద్యార్థులు 'స్వర్ణ కలశం అవార్డులు అందుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకుని తెలంగాణలోని సారస్వత పరిషత్‌లో మహతి ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన ఉత్సవంలో శ్రీ నృత్య కళానిలయం విద్యార్థులు హిమశ్రీ, హర్షవర్ణ, చందా హాసిని, దీక్షిత, వైష్ణవి, వేదాన్విత చక్కటి భరతనాట్యం, కూచిపూడి నృత్యాలను ప్రదర్శించి స్వర్ణకలశం అవార్డులను అందుకున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

శింగనమల : అకాల వర్షాలతో మండలంలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా వరి, అరటి, మామిడి, బెండ, తదితర పంటలు సాగు చేసి వర్షాలకు పూర్తిగా నష్టపోయారన్నారు. నష్టపోయిన ప్రతిరైతుకూ ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టిడిపి కార్యకర్త మృతికి నివాళి

పామిడి : పట్టణంలోని 14వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు బెలగం షేక్షావలి తండ్రి బెలగం ఇమామ్‌సాబ్ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ శనివారం ఇమామ్ ఇంటికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళు లర్పించిన వారిలో నాయకులు బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, కత్రిమల ప్రభాకర్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

కీచక ఉపాధ్యాయుడిని శిక్షించాలి

పామిడి : విశాఖ పట్టణంలోని మధురవాడలోని ప్రయివేటు పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు ఏడేళ్ల చిన్నారిపై అనుచితంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూరిబా పాఠశాల ఆవరణలో విద్యార్థినులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు దిశానిర్దేశం చేయాల్సిన ఉపాధ్యాయుడు వృత్తికే మాయని మచ్చలా ప్రవర్తించాడన్నారు. వెంటనే కీచక ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు మౌనిక, గౌతమీబాయి, చంద్రకళ, భారతి, భార్గవి, కవిత, సావిత్రిబాయి, మహాలక్ష్మి, ధనలక్ష్మి, రేష్మా, శోభ, జాను, చిట్టి పాల్గొన్నారు.

మహిళకు ఆర్థికసాయం

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని 42 డివిజన్‌లో నివాసం ఉంటున్న అనంతమ్మకు టిడిపి యువ నాయకులు ఓంకార్‌రెడ్డి శనివారం ఆర్థికసాయం అందజేశారు. అనంతమ్మకు ప్రమాదవశాత్తు కాలికి గాయమై షుగర్ వ్యాధి ఉండడంతో కాలివేళ్లను వైద్యులు తొలగించారు. విషయం తెలుసుకున్న ఓంకార్‌రెడ్డి ఆమె ఇంటికి చేరుకుని రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఇస్మాయిల్, తాటి మధు, బూత్ ఇన్‌ఛార్జి సంజుకుమార్, ఆది, విజయ్, రాజమ్మ, రాములమ్మ, మారెక్క, నరసమ్మ, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నూతన రహదారి ప్రారంభం

అనంతపురం రూరల్ : అనంతపురం రూరల్ మండలం ఆలమూరు నుంచి ఎంబి పల్లి వరకూ నిర్మించిన నూతన రహదారిని ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం ప్రారంభించారు. ఆలమూరు నుంచి ఎంబి పల్లి వరకూ సుమారు రూ.2.4కోట్ల ఎపి ఆర్ఆర్‌పి నిధులతో సుమారు నాలుగు కిలోమీటర్లు బిటి, సీసీ రోడ్డును నిర్మించారు. దీంతో రోడ్డును స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆర్అండ్‌బి అధికారులు, ఆలమూరు సూరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత

టిడిపి సీనియర్ నాయకుడు మృతి

బెలుగుప్ప : మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు బోయ పెన్నప్ప (70) శనివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపిటిసి కంచరాముడు, తదితరులు పెన్నప్ప భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి

శింగనమల : విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని ఎస్ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బుక్కరాయసముద్రం మండల పరిధిలోని స్థానిక రోటరీపురం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటి) ఇంజినీరింగ్ కళాశాలలో 'సింఫనీ 2025' వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవకాశాలను అందించేందుకు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఎస్ఆర్ఐటి ఎప్పుడూ ముందుంటున్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అంతేగాకుండా సమాజానికి ప్రాముఖ్యతనిచ్చే విధంగా ఎదగాలన్నారు. కళాశాల ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభ, చొరవ, కృషి చూస్తుంటే చాలా గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు అన్నిరంగాల్లో మెరుగైన ప్రదర్శన చూపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు ఎం.రంజిత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ యు.శ్రీనివాస్, ఐక్యూఎసి డైరెక్టర్ డి.సాయి చైతన్య కిషోర్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని కదిలించిన బాధ్యులపై చర్యకు వినతి

రాయదుర్గం : రాయదుర్గం ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో గుట్టు చప్పుడు కాకుండా విగ్రహాలను కదిలించి అపచారానికి పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జి చిందనూరు నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం జిల్లాకేంద్రంలో కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహాన్ని కదిలించి ఘోర అపచారానికి పాల్పడిన ఆలయ ఇఒ నరసింహారెడ్డి, ఆ సమయంలో పాల్గొన్న నాయకులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఎస్పీ జిల్లా సెక్రటరీ కుళ్లాయప్ప, మహిళా నాయకురాలు రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సిసి వీడియో పుటేజీ విడుదల చేయకపోతే తప్పును ఒప్పుకున్నట్లే..

పట్టణంలోని ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో జరిగిన అపచారంపై ఆలయానికి సంబంధించిన సీసీ పుటేజీలను విడుదల చేయకపోతే అధికారులు తప్పును ఒప్పుకునట్లే అని బీసీవై పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాప్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో అన్నారు. గుప్తనిధుల కోసమే ఆలయంలో గుట్టుచప్పుడు కాకుండా విగ్రహాలను కదిలించారని పుకార్లు షికార్లు కొడుతున్న నేపథ్యంలో అధికారులు తక్షణమే సీసీ పుటేజీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తప్పు చేశారు కాబట్టే సీసీ పుటేజీ విడుదల చేయలేకపోయారని ఆరోపించారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, ఉన్నతాధికారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

In The Court of The Hon'bleVIth Addictional District Judge, Gooty.
(In The Matter obtaining Permission To Lease Property of Minor Gurrala Rohith)
G.W.O.P No:04/2025
Between:
Gurrala Nagaraju S/o Gurrala Ramudu R/o D.No:4-58, Dharmapuram Village, Gooty (M) **...Petitioner**
V/S
Nil **...Respondent**

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పై కేసులో మైనరు అయిన **గుర్రాల రోహిత్** కు చెందిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని **(Lease)** కౌలుకు మరియు వాటి ద్వారా వచ్చు మొత్తం రుపాయిలు తీసుకొనుటకు పర్మిషన్ ఇప్పించుటకు పై కోర్టులో పిటిషనర్ పిటిషన్ దాఖలు చేసి యున్నాడు.సదరి కేసు 15/04/2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు.ఆ రోజు ఎవరికై ఆక్షేపణలు ఉన్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు అర్జీదారుడుని పరంగా తీర్మానింతురని యిందుమూలముగా తెలుపడమైనది.

షెడ్యూలు

Item No:1

అనంతపురం రి॥డి॥ గుత్తి సబ్ రి॥డి॥లో చేరిన ధర్మాపురం గ్రామం పొలమునకు చెందిన భూమి.

బాబు	సర్వే నెం.	విస్తీర్ణం	విస్తీర్ణం
Govt.Dry	114 B	A.C 3-42 Cents Paiki	A.C 1-71 Cents

Bounded By:-
East : (Hill) కొండ
West : Land of G.Nagaraju
North : Land of Vadde Mallikarjuna
South : Land of G.Nagaraju

Item No:2

బాబు	సర్వే నెం.	విస్తీర్ణం	విస్తీర్ణం
Govt.Dry	3	A.C 19.99 Cents Paiki	A.C 2.30 Cents

Bounded By:-
East : Land of Dalvai Ranga Swamy
West : Land of Dalvai Ramesh
North : Land of Deva Lingaiah
South : Land of Adinarayana

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

S.JAKIR HUSSAIN,
Advocate, Gooty.

డిఇఒతో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

సస్పెన్షన్ ఎత్తివేతకు వినతి

రాయదుర్గం : పట్టణంలో ఓపెన్ స్కూల్ పరీక్షల్లో భాగంగా సస్పెన్షన్‌కు గురైన ఈశ్వరప్ప, మంజునాథ్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్య ఈమేరకు డిఇఒ ప్రసాద్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో యుటిఎఫ్ కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి రవికుమార్, తదితరులు ఉన్నారు.

హాట్ అండ్ కూల్..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అటు చల్లదనం, ఇటు వేడి రెండు కలగలసి ఈ వారంలో వాతవరణాన్ని హాట్ అండ్‌గా కూల్‌గా మార్చేసింది. వారం ప్రారంభం వరకు మండుటెండలతో జనం అల్లాడారు. వారం మధ్యలో నుంచి ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చింది. గాలులతోపాటు, ఒక మోస్తరు వర్షపాతం పడటంతో వేడి తాపం నుంచి కొంత ఉపశమనం లభించింది. చాలా చోట్ల ఈ అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా మొక్కజొన్న పంట దెబ్బతింది. ఉగాది పండుగ పూర్తయిన తరువాత వచ్చిన ఈ వర్షాలతో రైతుల్లోనూ ఉత్సాహం నెలకొంది. సాధారణంగానే పండుగ సమయంలో వర్షాలు పడుతుంటాయి. వీటిని ముంగారు వర్షాలని రైతులు పిలుస్తారు. ఈ వర్షాలు అనంతరం దుక్కులు దున్నుకునే పనులను రైతులు చేస్తారు. దీని ద్వారా గతేడాది వేసిన పంట మొత్తగా మారి భూమి గుల్లాబారు చేయడం తరువాత సీజన్‌లో వచ్చే వర్షాలకు నీళ్లు బాగా భూమిలో ఇంకేందుకు వీలుంటుంది. అందుకు ఈ వర్షాలు ఉపయోగపడుతాయని రైతులు భావిస్తుంటారు. ఈ వర్షాలతో రైతుల్లో ఒకింత ఆనందం నెలకుందనే చెప్పవచ్చు.

ఈ వారంలో రాజకీయంగానూ చాలా హాట్‌గానే పరిణామాలు జరిగాయి. ఎంపిపి ఎన్నికలకు సంబంధించి రామగిరి, గాండ్లపెంట మండలాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్దఎత్తున ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది. ఇదే సమయంలో రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంలో కురుబ లింగమయ్య హత్యకు గరయ్యారు. వైసిపి నాయకులు దీనిని ఫ్యాక్షన్ హత్యగా భావిస్తున్నారు. ఇది రాజకీయంగా టిడిపి, వైసిపిల మధ్య వేడిని రాజేశాయి. ఈ హత్యానంతరం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. టిడిపి హయాంలో జరిగిన హత్యల గురించి వైసిపి ఆరోపిస్తుండగా, వైసిపి హయాంలో జరిగిన హత్యల గురించి టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. ఇలా రెండు పార్టీల నేతల మధ్య ఇద్దరి మధ్య మాటలు తారా స్థాయికే చేరాయి. హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు 8వ తేదీన వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాపిరెడ్డిపల్లి రానుండటం మరింతగా చర్చకు దారితీస్తోంది. వైసిపి ఈ ఘటనను తీవ్రంగా తీసుకున్నట్టు కనిపిస్తోంది.

భూ సమస్యలపై ఈ వారంలో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. భూ ఆక్రమణలపై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై అంతకు మునుపు నుంచే ఆరోపణలున్నాయి. చెరువు పక్కనున్న గుట్టను కబ్జా చేసారని ప్రతిపక్షంలో ఉండగా టిడిపి ఆరోపించింది. ఇప్పుడు ఈ భూములపై చర్యలకు ఉపక్రమించింది. అయితే కేతిరెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో తాత్కాలికంగా అది ఆగింది. ఇక బిజెపి నాయకుడు ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్ అసైన్డ్ భూములను అక్రమ మార్గంలో సొంతం చేసుకున్నారన్న ఆరోపణలు పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి. దీనిపై చర్యలకు అధికారులు సిద్ధపడటం కనిపిస్తోంది. ఇటుకలపల్లి పరిధిలో భూములు అదే రకంగా కొనుగోలు చేసారని అధికారులు నోటీసులిచ్చారు. అంతకు మునుపు అడవి బ్రాహ్మణపల్లిలో గిరిజనల భూములు కొనుగోలు చేసారని ఆరోపణలున్నాయి. అంతకంటే ముందు కియా పరిశ్రమ వద్ద కొనుగోలు చేసిన భూముల వ్యవహారంలో వివాదాలు నడిచాయి. ఇలా అనేక చోట్ల వివాదాలు రావడం, వాటిపై చర్యలకు అధికారులు ఉపక్రమించడం జరుగుతోంది. వీటిని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేయిస్తున్నారని ఆయన ఆరోపిస్తుండటం గమనార్హం. ఇలా భూ వివాదాలు కూడా ఈ వారంలో ప్రధాన అంశాలుగా ముందుకొచ్చాయి.

ఐఎన్‌టిఎస్ఒ ఫలితాల్లో 'శ్రీ చైతన్య' విజయభేరి

ప్రజాశక్తి-అనంతపురం

ఐఎన్‌టిఎస్ఒ రెండవ లెవెల్ ఫలితాల్లో అనంతపురం జోన్ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు అత్యధికంగా గ్రాండ్ ప్రైజ్‌ల కింద 7 లాప్‌టాప్‌లు కైవసం చేసు కుని రాష్ట్రస్థాయిలోనే జిల్లాను అగ్రస్థాయిలో నిలిపారు. ఈమేరకు నగరంలోని కమ్మభవన్ సమీపంలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జోనుకు చెందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు 28 మంది మొదటి బహుమతులు, 43 మంది 2వ బహుమతులు, 43 మంది 3వ బహుమతులు, 39 మంది 4వ బహుమతులు, 53 మంది 5వ బహుమతులు, 955 మంది విద్యార్థులు కాన్సోలేషన్ బహుమతులు, 1815 మంది విద్యార్థులు బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లను సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమమైన విద్యాబోధన, ఉన్నతమైన ఉపాధ్యాయుల పర్యవేక్షణ, తగిన శిక్షణ ఇవ్వడం వల్లే ఇంతటి ఘనవిజయం సాధ్యమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు విశ్వనాథ్, సమీనాఖాన్, తబస్సుం, వెంకటేష్, రాధిక, పర్వీన్‌భాను, నేత్రావతి, శాంత, నారాయణస్వామి, నరేష్, మురళి, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్, డీన్లు రిషిబాల, ముత్యాలన్న, చంద్రమోహన్, సత్యనారాయణ, అప్పలనాయుడు, మహేష్, చంద్రశేఖర్, సిరాజుద్దీన్, అప్పలనాయుడు, చిన్నబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఎజిఎం సుబ్బారెడ్డి

నేరాలు ఘోరాలు

రైల్లో నుంచి పడి వ్యక్తి మృతి

గుత్తి : రైల్లో నుంచి ప్రమాదవశాత్తు జారి కిందపడి ఓ ప్రయాణికుడు మృతి చెందిన సంఘటన గుత్తి రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం జరిగింది. మహారాష్ట్రలోని నాందేడ్ వాసి యశ్వంత్ నాగోరావు వెహనశెట్టి (43) గుత్తి నుంచి పెండేకల్లు వైపు వెళ్తున్న రైల్లో నుంచి గుత్తి రైల్వే స్టేషన్ నార్త్ క్యాబిన్ వద్ద భోగి తలుపు వద్ద నుంచి ప్రమాదవశాత్తు జారి కిందపడి మరణించాడు. ఘటన స్థలాన్ని జిఆర్పీ ఎస్ఐ నాగప్ప, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు లు పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మృతి చెందిన యశ్వంత్ నాగోరావు